## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 ఏళ్ల శిక్ష

### ఎస్పీ అఖిల్ మహాజన్



**బోథ్:** మద్యం సేవించి నిర్లక్ష్యంగా ఆటో నడపడంతో మహిళా మరణానికి కారణమైన షేక్ జావిద్ కి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.8500 జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. కేసులో 19 మంది సాక్షుల వాంగ్మూలాలతో నేరం రుజువైంది. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, కఠిన శిక్షలతోనే డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఎలాంటి ఊరట ఉండదని తెలిపారు. దర్యాప్తు పూర్తి చేసిన పోలీసు సిబ్బంది, కోర్టు డ్యూటీ అధికారుల పనిని అభినందించారు. కేసు వివరాలు: పవర్ నిర్గుణ సోనాల గ్రామంలో కూరగాయలు అమ్మి తిరిగి బోథ్ వస్తుండగా, సోనాల ఆటో స్టాండ్ వద్ద మద్యం సేవించిన షేక్ జావిద్ ఆటోలో ప్రయాణికులతో బయల్దేరాడు. అధిక మద్యం మత్తులో టివిటి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో రెండు ఆటోలు పల్టీలు కొట్టాయి. పలువురు గాయపడ్డారు. పవర్ నిర్గుణ తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించే సమయంలో మరణించింది. బాధితురాలి కొడుకు పవర్ అరవింద్ ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్ లో 304-II, 338, 337 IPC సెక్షన్లతో కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై రాజు కేసు రిజిస్టర్ చేయగా, సీఐ ఎం.నైలు దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు లైజన్ అధికారి ఏఎస్ఐ వెంకటమ్మ, డ్యూటీ అధికారి డి.శ్రీనివాస్ 19 మంది సాక్షులను హాజరుపరిచారు. పిపి షాహినా సుల్తానా వాదనలు వినిపించగా కోర్టు నేరం రుజువు చేసింది. తీర్పు వెలువడిన తరువాత ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ కేసు నిరూపణలో పాత్ర వహించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.


# రోడ్డు భద్రత పటిష్ఠం

### పిచ్చి మొక్కల తొలగింపు చర్యలు : ఎస్సై రాజశేఖర్



**మంచిర్యాల (మందమర్రి):** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మందమర్రి పోలీసులు చిర్రకుంట–సారంగపల్లి బీటీ రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. రహదారి వెడల్పు తగ్గిపోవడం, ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించిన పోలీసులు ప్రజల సహకారంతో చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామాల నివాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసులకు సహాయం అందించారు. పిచ్చి మొక్కల తొలగింపు కారణంగా రహదారి పూర్తిగా కనిపించడంతో ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ... చిర్రకుంట–సారంగపల్లి బీటీ రహదారిపై పెరిగిన పిచ్చి మొక్కలను ప్రజల సహకారంతో తొలగించామని, దీంతో వాహనదారులకు రహదారి స్పష్టంగా కనిపించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు కూడా నియమాలను పాటించి సహకరించాలని ఆయన వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, నిర్ణీత వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలు రోడ్డు భద్రతకు కీలకమని ఎస్సై పేర్కొన్నారు. అవసరమైన పత్రాలు వెంట ఉంచుకొని, మలుపులు, దృష్టి తక్కువ ప్రాంతాల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని ఆయన సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తారని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రతి ప్రాణాన్ని కాపాడవచ్చని ఎస్సై రాజశేఖర్ అన్నారు.

## గురువు సి ఆర్ ఆర్ కు నివాళులు అర్పించిన డి సి సి అధ్యక్షులు నరేష్ జాదవ్



**ఈకాలం అదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన నరేష్ జాదవ్ హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరేష్ జాదవ్ విలేకరులతో మాట్లాడుతూ గురువు సి ఆర్ ఆర్ ఆసిస్సులతో ఈ స్థాయికి వచ్చానని, పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి ఆర్ ఆర్ సోదరులు లక్ష్మీమారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, యువ నాయకులు అభిషేక్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి దుర్గం శేఖర్, మాజీ కౌన్సిలర్ అశోక్, వసీమ్, నాదీం, రూపేష్ రెడ్డి, రుక్మారెడ్డి, మీనాజ్ రహీం, ప్రవీణ్, నాదీం, చారి, సంజీవ్, కాల్ఫాన్ జీవని, రాంరెడ్డి, ప్రశాంత్, మూర్తుజా, ప్రామిల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-7గనిని సందర్శించిన అధికారులు




### రక్షణ విధానాల అమలుపై సూచనలు

**మంచిర్యాల:** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే–7 గనిని సోమవారం డిడిఎంఎస్ (మెక్) అధికారులు దిలీప్ కుమార్, అంకిత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులను జీఎం సేఫ్టీ రఘు కుమార్, ఏరియా రక్షణ అధికారి విజయ్ కుమార్, ఆర్కే–7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్ స్వాగతం పలికారు. గనిలో భారీ యంత్రాల వద్ద అమలు చేస్తున్న రక్షణ విధానాలను గని అధికారులు వివరించారు. భారీ యంత్రాల వద్ద పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలని, ప్రతిరోజు యంత్రాల పనితీరును సంబంధిత అధికారులు పరిశీలించాలని డిడిఎంఎస్ అధికారులు సూచించారు. యంత్రాల ప్రమాదాలు నివారించేందుకు అవసరమైన రక్షణ పరికరాలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. తరువాత కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన నాలుగు లేబర్ కోడ్‌లపై గని కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి సంతోష్ రావు, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, సంక్షేమ అధికారి శాంతన్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ వాటర్ అవార్డు గౌరవం

### కలెక్టర్‌కు వైద్యశాఖ సన్మానం

**మంచిర్యాల:** మంచిర్యాల జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో శుద్ధ జల సదుపాయాల అందుబాటును పెంచడంలో రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా నిలిచినందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ వాటర్ అవార్డు లభించిన కలెక్టర్‌కు జిల్లావైద్య ఆరోగ్యశాఖ ప్రతినిధులు సన్మానం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ వాటర్ అవార్డు జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సదుపాయాల మెరుగుదలకు చేసిన కృషికి లభించిందని వైద్యశాఖ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఉపజిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో డిఎంఎఫ్ నిధులతో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ కోరారు. డిఎంఎఫ్ వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొన్న విషయాన్ని గుర్తుచేసి మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించాలనే కేంద్ర సూచన ప్రకారం గోదావరిఖనిలో లైబ్రరీ అవసరమన్నారు. కందుకూరి వీరేశలింగం సూక్తిని ప్రస్తావిస్తూ యువతకు పుస్తకాల ప్రాధాన్యం పెంపొందించేందుకు సెంట్రల్ లైబ్రరీ కీలకమని దినేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ/సింగరేణి స్థలంలో డిఎంఎఫ్ నిధులు కేటాయించి లైబ్రరీను తక్షణం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహిళలు శక్తివంతులు అవ్వాలి..

- అదిలాబాద్ ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు
- మహిళలు తలుచుకుంటే ఏమి అయిన చేయగలరు
- అప్పులు లేకుండా బతకాలి
- పిల్లలు కి నాణ్యమైన చదువు నేర్పాలి
- ఇప్పుడూ ఉన్న కష్టం మన పిల్లలు కు రావద్దు
- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ
- బోథ్ లో ఇందిర మహిళ చీరల పంపిణీ
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



**బోథ్:** మహిళలు కు కాంగ్రెస్ ప్రభుత్వం శక్తి వంతులు గా చేస్తుంది అని కావున మహిళ లు అందరూ అవకాశాలు వినియోగించుకోవాలి అని ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు సోమవారం మంత్రి అదిలాబాద్ పర్యటన లో బాగంగా అదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు ఆదిలాబాద్, గుడిహత్నూర్, సోనాల మండలం లోని పలు రోడ్లకు గుడిహత్నూర్ నుండి మనకపూర్ 35 లక్షలు సొనల మండలం లో 93 లక్షల 60 వేల రూపాయలు రోడ్ నిర్మాణం కి భూమి పూజ చేశారు అనంతరం బోథ్ లోని పరిచయ గార్డెన్ లో మహిళ సంఘాలకు ఇందిర మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు మొదటగా జిల్లా లోని పలు రోడ్ల కు అదిలాబాద్ ఎంపీ నగేష్ మరియు శాసన సభ్యులు అనిల్ జాదవ్ తో కలిసి శంఖు స్థాపన చేశారు అనంతరం బోథ్ లోని పరిచగార్డెన్ చేరుకుని ఎంపీ, ఎమ్మెల్యే తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం కార్యక్రమం ప్రారంభించారు మొదటగా బోథ్ శాసన సభ్యులు అని జాదవ్ మాట్లాడుటు మహిళలు ఆర్థికంగా ఎదగాలి అని తెలిపారు మరియు మంత్రి గారికి బోథ్ నియోజ వర్గ లోని సమస్యలు తెలియజేశారు బోథ్ ను రెవెన్యూ డివిజన్ చెయ్యాలి,ఫైర్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి ,గ్రంథాలయ భవనం నిర్మించాలి అని మరియు సెంట్రింగ్ లైటింగ్ కి నిధులు మంజూరు చెయ్యాలి అని తెలిపారు అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ మాట్లాడుతూ ఈ కాలం లో మహిళల దే పై చేయి ఉన్నది అని కావున వచ్చిన అవకాశాలు వదులు కోవద్దు అని తెలిపారు మరియు ఇప్పుడూ వచ్చే చీరలు గతం లో పొలం లో అడవి పందులు రాకుండా కట్టుకోవడానికి కాకుండా ప్రతి ఒక్క మహిళ కట్టుకోవాలి అని తెలిపారు అనంతరం మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు పెద్ద పీట వేస్తుంది అని వారికి ఆర్టీసీ బస్సు లు టెండర్ ఇచ్చి వారికి భరోసా ఇస్తుంది అని అంటే కాకుండా పెట్రోల్ బంక్ ఏర్పాటు,సోలార్ కరెంట్ ఏర్పాటు చేయడం ఇలా మహిళకు ఆర్థిక స్వలంబన కోసం ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపారు అంటే కాకుండా ప్రజలకు నూతన రేషన్ కార్డ్ ,సన్నబియ్యం,ఉచిత కరెంట్,గ్యాస్ సబ్సిడీ,ఉచిత బస్సు ఇలా ఎన్నో పథకాలు పెట్టం అని అలాగే 22 వేల కోట్ల తో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం అని బోథ్ నియోజవర్గం లో 3500 ఇళ్ళు మంజూరు చేశాం అని తెలిపారు అనంతరం 271 కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు లబ్ధిదారులు కి ఇందిరమ్మ పత్రాలు మరియు మహిళకు కి చీరలు పంపిణీ చేశారు

**ఇందిరమ్మ లబ్ధిదారుల వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి**

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించే లబ్ధిదారులు మండలం కి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి అని అందులో ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులు ఉంచాలి అని మరియు అందులో హౌసింగ్ ఈ ఈ,డి ఈ, ఏ ఈ లను ఉంచాలి అని తెలిపారు మరియు వారి కోసం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు అలాగే ఇల్లు మంజూరు అయ్యి కట్టుకొనే స్తోమత లేని వారికి గుర్తించి వారికి ఏదో బ్యాంక్ లోన్ ఏదైనా లోన్ వెచ్చేలా చేసి ఇల్లు కట్టిపియ్యాలి అని కానీ తిరస్కరణ చేయదు అని తెలిపారు మరియు ప్రతి ఒక్క మహిళ అప్పులు లేకుండా ఉండాలి అని మరియు ప్రతి ఒక్క వారు తమ పిల్లలు కి ఉన్నత విద్య అందించాలి అని మరియు ప్రభుత్వ పాఠశాల కి పంపాలి అని తెలిపారు అందరూ ఆరోగ్యంగా ఉండాలి అని కోరారు మహిళ సంఘాలు కి ఇంకా భవిష్యత్తు లో ఇంకా పథకాల జాతర ఉంటుంది అని కనుక మహిళా సంఘాలు బలోపేతం కావలి తెలిపారు

**బోథ్ ఎమ్మెల్యే అసహనం**

వేదిక పైన మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొంచెం అసహనం వ్యక్తం చేశారు బోథ్ నియోజ వర్గ సమస్యలు మరియు బోథ్ మండల సమస్యలు చెప్పుతుండగ మంత్రి మరియు ఎంపీ ఏదో సంభాషణ లో ఉన్నారు ఇది చూసి ఎమ్మెల్యే తన ప్రసంగం ఆపేసి మంత్రి గారు మా సమస్యలు వినండి అన్నారు దానికి మంత్రి వింటున్న చెప్పండి అన్నారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మత్,అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ మరియు డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి,గ్రంథాలయ చైర్మెన్ నర్సయ్య,మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మరియు ఆదిలాబాద్ ఆర్డీఓ స్రవంతి మరియు అధికారులు ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## మాలల పోరు గర్జన సభను విజయవంతం చేయాలి

### డాక్టర్ పసుల రాంమూర్తి

**గోదావరిఖని:** భారత రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26న రిబ్బెన మండలంలో జరిగే మాలల పోరు గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి పిలుపునిచ్చారు. గోదావరిఖని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దేవి లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రజలందరూ సభలో పాల్గొనాలని కోరారు. రాజ్యాంగం మన ఆత్మగౌరవాన్ని కాపాడే బలమైన ఆయుధమని, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ తరహా కార్యక్రమాల్లో ప్రజలు, యువత, కుటుంబాలతో కలిసి రావడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తి బలోపేతం అవుతుందని చెప్పారు. రాబోయే తరాలకు అగౌరవం, అంటరానితనం వంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే సామాజిక న్యాయ పోరాటం కొనసాగాలని అభిప్రాయపడ్డారు. రిబ్బెన మండలంలోని ప్రతి గ్రామ ప్రజలు సభకు అధిక సంఖ్యలో హాజరై మాల మహానాడు ఆఫ్ ఇండియా కార్యకర్తలకు బలాన్నివ్వాలని రాంమూర్తి కోరారు. సమావేశంలో జాతీయ మహిళా కార్యదర్శి జూపాక పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి మగ్గిడి దీపక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరిమల దుర్గాప్రసాద్ समेत పలువురు నాయకులు పాల్గొన్నారు.

